# మీ జీవితములోనే అత్యంత ఉత్తమ రోజు!



అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

**ఒక అద్భుతమైన వాస్తవ సత్యము :** ఏడు రోజుల వారాన్ని మార్చడానికి రెండు దేశాలు ప్రయత్నించాయని మీకు తెలుసా? 1789 నాటి విప్లవం తరువాత ఫ్రాన్స్ దేశం 7 రోజుల వారానికి బదులుగా 10 రోజుల వారాన్ని ఏర్పాటు చేసింది, మరియు మాజీ సోవియట్ యూనియన్ 1929లో స్టాలిన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల వారాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించింది. ఫ్రెంచ్ మరియు సోవియట్ కార్మికులు మరియు కుటుంబాలు విశ్రాంతి మరియు కుటుంబాలతో క్రమమైన సమయం గడపలేకుండ చేయడం కోసం చేసిన కొత్త ఏర్పాట్లపై తిరుగుబాటు చేయడంతో రెండు ప్రయోగాలు విఫలమయ్యాయి. చివరికి, ప్రతి దేశం కనీసం ఒక సాధారణ విశ్రాంతి రోజుతో ఏడు రోజుల వారానికి తిరిగి వచ్చింది.

ఏడు రోజుల చక్రంలో జీవితం మన రక్తంలో, డిఎన్ఎలో కలిసిపోయింది. మొదటి నుండి, మానవాళి ఈ వారపు క్రమము చుట్టూ తన సమాజాలను స్థాపించింది. అయితే ఏడు రోజులే ఎందుకు? ఐదు రోజులు లేదా పది రోజులు ఎందుకు ఉండకూడదు? భూమి యొక్క భ్రమణం ద్వారా రోజులను కొలుస్తారు, అయితే సూర్యుని చుట్టూ మన యాత్ర (సూర్యుని చుట్టూ భూమి తిరిగి రావడం) ద్వారా సంవత్సరాలను కొలుస్తారు, మరియు ప్రతి నెలను భూమి చుట్టూ చంద్రుని భ్రమణం ద్వారా కొలుస్తారు, ఏడు రోజుల వారానికి ఖగోళ కారణం లేదు.

బదులుగా దేవుడు స్వయంగా ఈ ఏడు–రోజుల క్రమాన్ని నియమించాడు! మరియు ఆయన మీ కోసం ప్రతి వారం ఒక ప్రత్యేక విశ్రాంతిదినాన్ని కూడా నియమించాడని మీకు తెలుసా? దీనిని సబ్బాతు అని పిలుస్తారు – మరియు వారపు చక్రం వలె, సబ్బాతు

ఇప్పటికీ మీ జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ముందుకు చదువుతూ కొనసాగండి!

## సబ్బాతు గురించి ఆరు బైబిలు ఆధారిత వాస్తవ సత్యములు ఇక్కడున్నవి!

### 1 ప్రతి ఒక్కరి కొరకు సబ్బాతు (విశ్రాంతిదినము) సృష్టించబడినది లేక నియమించబడినది!

సృష్టి ప్రారంభంలో, దేవుడు తాను సృష్టించిన ప్రజలు వారి పని నుండి విశ్రాంతి తీసుకోవలసి ఉంటుందని తెలుసు. సృష్టించిన ఆరు రోజుల తరువాత, ఆయన ఏడవ దినమున విశ్రాంతి తీసుకున్నాడు (ఆదికాండము 2:2). ఇది దేవుడు అలసిపోయినందుకు కాదు, బదులుగా, ఆయన మనకు ఒక ఉదాహరణగా నిలిచాడు. ఎందుకు? ఎందుకంటే సబ్బాతు అనేది ప్రతి ఒక్కరికీ ఒకే రోజు విశ్రాంతి నివ్వడానికి, కలిసి దేవునిని ఆరాధించడానికి మరియు కుటుంబం మరియు స్నేహితులతో సమయం గడపడానికి నియమించబడిన రోజు.

సబ్బాతు మానవాళి కోసం నియమించబడిందని యేసు ప్రభువు ధృవీకరించాడు (మార్కు 2:27). సృష్టి సమయంలో దేవుడు సబ్బాతును స్థాపించినప్పుడు ఆదాము హవ్వలు మాత్రమే సజీవంగా ఉన్నారు – ప్రపంచంలో యూదులు ఎవరైనా ఉండకముందే ఏడవ దినమును ప్రభువు ఆశీర్వదించి పరిశుద్ధపరచాడు (ఆదికాండము 2:1).

### 2 సబ్బాతు (విశ్రాంతిదినము) ఏడవ రోజు!

ఆదికాండములో, దేవుడు ఏడవ దినమును (శనివారమును)

ఆశీర్వదించి పరిశుద్ధపరచాడు! వాస్తవానికి, వారంలోని ఏడవ రోజు శనివారాన్ని 100కి పైగా భాషల్లో "సబ్బాత్" అనే పిలుస్తారని మీకు తెలుసా ? ఉదాహరణకు, శనివారాన్ని స్పానిష్ భాషలో "సబాడో" అని పిలుస్తారు, అంటే సబ్బాత్ అని అర్థం.

బైబిల్లో పేర్కొన్న వారంలో ఏడవ రోజు శనివారం అని మనకు ఎలా తెలుసు? యూదులు ఏడవ రోజును 4,000 సంవత్సరాలుగా– అబ్రాహాము, మోషే మరియు యేసు ప్రభువు కాలంలో కూడా ఖచ్చితంగా పాటించారు మరియు వారు అప్పటినుండి దానిని తప్పిపోకుండా పాటించారు. అంతేకాక, దేవుడు సబ్బాతును ఏడవ రోజు నుండి మొదటి రోజుకు మార్చడాన్ని గూర్చి మనం ఎక్కడా చూడలేదు.

## 3 యేసు ప్రభువు సబ్బాతును ఆచరించెను!

"సబ్బాత్" అనే మాట నాలుగు సువార్తలలో దాదాపు 60 సార్లు కనిపిస్తుందని మీకు తెలుసా? లూకా 4:16లో, యేసు ప్రభువు తన "వాడుక చొప్పున" "విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి" వెళ్ళడాన్ని గూర్చి కూడా మనం చదివాము. సువార్త పంచుకోవటానికి కేంద్రమైన సబ్బాతు రోజున యేసు స్వస్థపరచి బోధించాడు. మరణంలో కూడా యేసు సబ్బాతును పాటించాడు. ఆయన "సిద్ధపాటు దినమున" (శుక్రవారం) రోజున సిలువ వేయబడ్డాడని, ఆయన సబ్బాతు దినమున (శనివారం) రోజున సమాధిలో "విశ్రాంతి" పొందాడని మరియు వారములో మొదటి రోజు (ఆదివారం) రోజున పెందలకడ సూర్యాస్తమయం తరువాత లేచాడని బైబిలు చెప్పుచున్నది. లూకా 23:52–56 కూడా చూడండి.

## 4 ఆదిమ తొలి సంఘము కూడ విశ్రాంతిదినమును ఆచరించెను!

కొంతమంది యేసు మరణించిన తరువాత, సబ్బాతు "కొట్టివేయబడింది" అని నమ్ముతారు. అయినప్పటికీ ఆదిమ తొలి సంఘము యేసు ప్రభువు చేసిన పనిని చేస్తూనే ఉంది–వారు విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించారు.

గొప్ప పరిసయ్యుడైన సౌలు క్రైస్తవ మతంలోకి మారినప్పుడు నిష్ఠగా సబ్బాతును ఆచరించువాడుగా అపొస్తలుడైన పౌలు అని పిలువబడ్డాడు. అతను యేసు సువార్త బోధించడానికి ప్రారంభించగా, సమాజమందిరములోనికి వెళ్ళి విశ్రాంతిదినమును ఆచరించుట తనకు "వాడుక"యైయున్నది (అపొస్తలుల కార్యములు 17:2). అన్యజనులు సువార్త విన్నప్పుడు ఏమి జరిగింది? వారు "ఈ మాటలను మరుసటి విశ్రాంతిదినమున తమతో చెప్పమని జనులు వేడుకొనిరి" (అపొస్తలుల కార్యములు 13:42). ఆదిమ తొలి సంఘములో ఉన్నవారు–యూదులు మరియు అన్యజనులు–బైబిలు బోధించుచున్న సబ్బాతును ఆచరించారు.

## 5 సబ్బాతు బైబిలు ప్రవచనములో ఉన్నది!

ఆశ్చర్యకరంగా, మనం ఏడవ రోజును శాశ్వతకాలము దేవుని ఆరాధన దినముగా సంతోషముగా జరుపుకుంటామని దేవుడు చెప్పినందున నేటికినీ సబ్బాతు ప్రాముఖ్యమైనదని మనం తెలుసుకోవచ్చు. "నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు లయముకాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును ఇదే యెహోవా వాక్కు. ప్రతి ...

విశ్రాంతిదినమునను నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు" (యెషయా 66:22, 23).

అది నిజమే! సబ్బాతు చాలా విలువైనది, రాబోయే సౌందర్యమైన క్రొత్త భూమిలో దేవుని ప్రజలు సబాతును ఎప్పటికప్పుడు సదాకాలము గైకొంటారు. మనం దానిని శాశ్వతంగా ఆచరించబోతున్నట్లయితే, ఆయన నాల్గవ ఆజ్ఞకు విధేయత చూపిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ దానిని ఇప్పుడే లేక ఇప్పటి నుండే ఎందుకు గైకొనకూడదు?

## 6 సబ్బాతు ఇప్పటికి ఎప్పటికి ముఖ్యమైనది!

మత్తయి 5:17లో యేసు ప్రభువు, "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" అని అనెను. యేసు సబ్బాతును పాటించాడు, నేడు తన అనుచరులు తనతో చేరాలని ఆయన కోరుకుంటున్నాడు. ఆయన, "నీవు జీవములో ప్రవేశింపగోరినయెడల ఆజ్ఞలను గైకొనుమని చెప్పెను" (మత్తయి 19:17). ఇక్కడ యేసు పది ఆజ్ఞలను సూచిస్తున్నాడు, అందులో నాల్గవది ఆజ్ఞ : "విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను, ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము" (నిర్గమకాండము 20:8-10). గమనించండి :


1. దేవుడు "విశ్రాంతిదినమును జ్ఞాపకముంచుకొనుము" అని చెప్పడం వెనుక ఒక కారణం ఉంది, మానవులుగా మనం మరచిపోతామని ఆయనకు తెలుసు కాబట్టి ఆయన అలా చెప్పెను!

2. "ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము" అని వచనం చెప్పుచున్నది, అంటే ఆదివారం కాదు, విశ్రాంతిదినము (శనివారమే) "ప్రభువు దినము."

## 7 విశ్రాంతిదినము వారములోనే ఉత్తమ రోజు!

దేవుడు మన శారీరక శ్రమలు పనుల నుండి విశ్రాంతిగా సబ్బాతును నియమించినట్లే, ఏడవ దినమును కూడా యేసు ప్రభువు మన ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పునరుద్ధరించి ఉజ్జీవింపజేయడానికి ఒక జ్ఞాపకార్థమైన గుర్తుగా నియమించాడు. ఆయన, "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక ... మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును" అని చెప్పెను (మత్తయి 11:28, 29). యేసు ప్రభువులోనే మనకు పరిపూర్ణ సబ్బాతు (విశ్రాంతి) దొరుకుతుంది! (హెబ్రీయులకు 4వ అధ్యాయము చూడండి.)

బైబిలు కూడా, "విశ్రాంతిదినము మనోహరమైనది (ఆనందము కలిగించునది)" అని చెప్పుచున్నది (యెషయా 58:13). మీ పని ఒత్తిడి అంతా పక్కన పెట్టి, మీరు ఆయనను మీ సృష్టికర్తగా జ్ఞాపకం చేసుకోవటానికి మరియు ఇతరులతో సహవాసం కలిగి ఉండటానికి దేవుడు సబ్బాతును ఎడారిలో "సమయానికి లభించే జలాశయము లేక నీటిబుగ్గ"గా సృష్టించాడు. ప్రతి వారం, మీరు బైబిలు బోధించుచున్న సబ్బాతును ఆచరించడం ద్వారా మీ శరీరము మరియు మనస్సు ప్రశాంతత, విశ్రాంతి పొందుకొని మీరు ఉపశమనం పొందుతారు. కాబట్టి ఒకసారి ప్రయత్నించండి, మీరు ఆయనకు చూపే విధేయతను ఆయన ఎలా ఆశీర్వదిస్తున్నాడో చూడండి!




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

అయితే “చరిత్రలో మరువబడిన రోజు” అనే స్టడీ గైడ్ పత్రిక విశ్రాంతిదినము (సబ్బాతు) మీకెంత అవసరమో మరియు దానిలో సంతోషమును ఎలా కనుగొనాలో మీరు అర్థము చేసుకోవడానికి గొప్పగా మీకు సహాయపడుతుంది! మీ ఉచిత ఆన్‌లైన్ డిజిటల్ కాపీని **Lost07.AFTV.in** అనే వెబ్‌సైట్ నందు డౌన్‌లోడ్ చేసుకోండి.

---

AMAZING FACTS
India
www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in